

శ్రీ పద్మావతి కార్తీక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

● శాస్త్రోక్తంగా ధ్వజారోహణం ● పట్టువస్త్రాలు సమర్పణ



ప్రజాశక్తి - తిరుచానూరు

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. ఉదయం అమ్మవారికి సుప్రభాత సేవ, అభిషేకం జరిపారు. అనంతరం నాలుగుమాడ వీధుల్లో తిరుచ్చి ఉత్సవం జరిపి, ధ్వజ స్థంభ తిరుమంజనం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు సకల దేవతలను ఆహ్వానిస్తూ గరుత్మంతుని చిత్రం ఉన్న ధ్వజ పటాన్ని ఆరోహణం చేశారు. టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి దంపతులు, జేఈవో సదా భార్గవి, జేఈవో వీరబ్రహ్మం దంపతులు, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, విజివో బాలిరెడ్డి, ఉద్యాన విభాగం డైరెక్టర్ శ్రీనివాసులు, పాంచరాత్ర ఆగమ సలహాదారు శ్రీనివాసా చార్యులు, కంకణ భట్టార్ మణికంఠ స్వామి, అర్చకులు బాబు స్వామి, వేంపల్లి శ్రీను స్వామి పాల్గొన్నారు. అనంతరం ఈవో ఎవి ధర్మారెడ్డి జేఈవో లతో కలసి ఉద్యాన విభాగం ఏర్పాటు చేసిన పుష్పప్రదర్శన, శిల్పకళా శాల ఏర్పాటు చేసిన శిల్పకళా ప్రదర్శన, తిరుమల -తిరుపతి స్పిరుచువల్ సొసైటీ ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన శాలను ప్రారంభించారు. ఈవో ఎవి ధర్మారెడ్డి మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం ధ్వజారోహణంతో అమ్మవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయని చెప్పారు. రాత్రి 7నుండి 9 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు చిన్న శేష వాహనంపై నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు.

అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం తరపున ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రికి జేఈవో వీరబ్రహ్మం, ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం ప్రసాదాలు అందజేశారు.అనంతరం ఉప ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకతంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏఈవో రమేష్, విజివో బాలిరెడ్డి పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న పుష్ప ప్రదర్శనశాల

శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్బంగా తిరుచానూరులోని శుక్రవారపుతోటలో ఏర్పాటుచేసిన పుష్ప ప్రదర్శనశాల భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇందులో టీటీడీ ఉద్యాన విభాగం ఆధ్వర్యంలో 'సోమకాసురుడు అనే రాక్షసుడిని సంహరించి నాలుగు వేదాలను బ్రహ్మకు మత్స్య అవతారంలో అందిస్తున్న శ్రీమహావిష్ణువు ప్రతిమలు ఏర్పాటు చేశారు . అరణ్యవాసమున సీతమ్మను వెతుకుతూ వెళ్లిన శ్రీరామ లక్ష్మణులకు పండ్లు, తేనే ఆతిథ్యమిస్తున్న భక్త శబరి ప్రతిమల నమూనా భక్తులను ఆకర్షిస్తోంది . వాల్మీకి మహర్షి ఆశ్రమంలో శ్రీరామ కథను ఆలపిస్తున్న లవకుశులు, లక్క గహంలో నిద్రిస్తున్న భీమసేనుడిని పాటతో మేల్కొలుపుతున్న ముసలి రూపంలో శ్రీకష్ణుడు ప్రతిమలు ఏర్పాటు చేశారు . అర్జునుడు బాణాలతో స్వర్గానికి నిర్మించిన నిచ్చెనతో ఐరావతాన్ని తీసుకురావడానికి బయలుదేరుతున్న భీమసేనుడు, అన్నమయ్య తన ఇద్దరు భార్యలతో శ్రీవారిపై కీర్తనలను ఆలపిస్తున్న ప్రతిమలు ఆకట్టుకుంటున్నాయి .అదేవిధంగా, ఎస్వీ ఆయుర్వేద కళాశాల ఆధ్వర్యంలో ఎక్స్‌పో ఆయు, ఎస్వీ ఆయుర్వేద ఫార్మసి ఆధ్వర్యంలో వనమూలికా ప్రదర్శన, ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఎస్వీ సంప్రదాయ ఆలయ శిల్ప శిక్షణ సంస్థ ఏర్పాటు చేసిన శిల్ప కళ ప్రదర్శనశాల భక్తులను ఆకట్టుకుంటోంది.

శ్రీవారి అభిషేక సేవలో మహారాష్ట్ర సీఎం

ప్రజాశక్తి -తిరుమల, తిరుచానూరు, శ్రీకాళహస్తి

మహారాష్ట్ర సీఎం ఎక్ నాథ్ షిండే కుటుంబ సమేతంగా తిరుమలకు వచ్చారు. గురువారం రాత్రి ప్రత్యేక విమానంలో తిరుపతికి చేరుకున్న మహారాష్ట్ర సీఎం..రోడ్డు మార్గంలో తిరుమల చేరుకున్నారు. శుక్రవారం ఉదయం అభిషేక సేవ సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం షిండే దంపతులకు రంగనాయకుల మండపంలో వేదపండితుల ఆశీర్వచనం చేసి.. శ్రీవారి తీర్థ ప్రసాదాలను టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అందజేసారు. అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. సీఎం షిండే వెంట మహారాష్ట్రకు చెందిన టీటీడీ పాలక మండలి సభ్యులు సౌరభ్ భోరా, మిలింద్ నర్వేకర్ ఉన్నారు. వారే దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చూసుకున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం షిండే తిరుమల నుంచి ముంబైకి తిరిగి వెళ్లారు. తిరుచానూరులో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వ రాలయానికి విచ్చేశారు. వీరికి ఎంఎల్‌ఎ బియ్యపు మధుసూదన్‌రెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ముక్కంటి జ్ఞాపికలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈవో సాగర్‌బాబు పాల్గొన్నారు.



తిరుపతిలో..



శ్రీకాళహస్తిలో..

ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం ఆపాలి..!

పాలస్తీనాకు మద్దతుగా... సంఘీభావ నిరసనలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

పాలస్తీనాపై ఇజ్రాయిల్ దాడులు ఆపాలని, సామ్రాజ్యవాద అమెరికా యుద్ధోన్మాదం నశించాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని వామపక్ష పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఆర్.టి.సి బస్టాండు దగ్గర వున్న గాంధీ బొమ్మ వద్ద వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిరసన జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు నాగ సుబ్బారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు వెంకటరత్నం, ఎస్ యు ఎస్ ఐ (కమ్యూనిస్టు) జిల్లా నాయకులు ప్రతాప్ సింగ్, ఆర్పిఐ రాష్ట్ర అధ్యక్షులు అంజయ్య మాట్లాడుతూ గాజాపై ఇజ్రాయెల్ ఏకపక్షంగా చేస్తున్న యుద్ధం నెల రోజులు దాటిందని, వేలాదిమంది ఈ మారణకాండలో బలయ్యారని అన్నారు. శరణార్థుల శిబిరాలపై బాంబుదాడులు జరుగుతున్నాయని పసిపిల్లలు, మహిళలు, పౌరుల శవాల గుట్టలు హృదయవిదారకంగా ఉన్నాయని ప్రపంచంలో అనేక దేశాలలో ఇజ్రాయెల్ దాడులకు వ్యతిరేకంగా నిరసనలు వెల్లువెత్తుతున్నా అమెరికా ప్రోత్సాహంతో ఏ మాత్రం వెనక్కు తగ్గడం లేదన్నారు. సామ్రాజ్యవాద అమెరికా తన ఆధిపత్యం కోసం ఇజ్రాయెల్‌ను తన బ్రాంచ్ ఆఫీసుగా చేసుకుని యుద్ధాన్ని ప్రేరేపిస్తుందని, పాలస్తీనా ప్రజల కాంక్ష మేరకు వారికి స్వతంత్ర దేశాన్ని ఏర్పాటు చేయాల్సింది పోయి..,అక్కడి ప్రజలను అణచి వేస్తున్నారని అన్నారు.అణచివేతకు వ్యతిరేకంగా, తమ ఉనికి




పుత్తూరులో..

కోసం మిలిటెంట్లుగా మారి సాయుధ బలగం ద్వారా ఇజ్రాయెల్ పై దాడులకు తెగబడిన హమాస్ ఉగ్రవాద సంస్థ సభ్యులను శిక్షించడం పోయి సామాన్య ప్రజలపైన, డాక్టర్లు, పసిపిల్లల మీద బాంబు దాడులు చేయడం అన్యాయమని అన్నారు. గతంలో ఇదే హమాస్ సంస్థకు అమెరికా ఆయుధాలతో ప్రోత్సహించిన విషయం మరవకూడదని అన్నారు. ఇజ్రాయెల్ దాడుల ఫలితంగా పాలస్తీనాలో పది వేలకు పైగా ప్రజలు మరణించడం.. ఇందులో 2 వేలకు పైగా చిన్నపిల్లల మరణించడం హేయమని అన్నారు. ప్రపంచపు యుద్ధ నీతిని పాటించకుండ వైద్యులు, పేషంట్లు వున్న హాస్పిటల్లపై దాడి చేయడం, శరణార్థి శిబిరాలపై బాంబులు వేయడం చూస్తే ఇది రెండు వైపుల నుండీ జరిగే యుద్ధం కాదని.. అమెరికా అండతో ఇజ్రాయెల్ చేస్తున్న దమనకాండని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నగర కార్యదర్శిలు జల్లా విశ్వనాథ్ ,టీ సుబ్రహ్మణ్యం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, కేతారి రాధాకష్ణ, సిపిఎం నాయకులు వేణు, బుజ్జి , సిపిఐ ఎంఎల్ నాయకులు గంగా, మునీంద్ర ఎస్ యు ఎస్ ఐ పార్టీ నాయకులు హరీష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో... సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య ఆధ్వర్యంలో పాలస్తీనాకు సంఘీభావంగా అంబేద్కర్ కూడలి వద్ద నిరసన తెలిపారు. అమెరికాసామ్రాజ్యవాదం నశించాలి, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పాలస్తీనా భూభాగం పాలస్తీనాదేనని మహాత్మాగాంధీ ఎపుడో చెప్పారని గుర్తు చేశారు. అయితే పాలస్తీనా ప్రజలను ఊచకోత కోస్తున్న ఇజ్రాయెల్‌కు భారత ప్రభుత్వం మద్దతు పలకడం దారుణమని అన్నారు. సిపిఐ నాయకులు జనమాల గురవయ్య, పీడిఎస్యు నాయకులు జాకీర్, సిపిఎం నాయకులు గంధం మణి, వెలివేంద్రం, రాజా అన్వర్ బాషా, ఉస్మాన్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.**పుత్తూరు టౌన్‌లో...** అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సెల్వరాజా ఆచారి, రవి, పురుషోత్తం, సుబ్రమణ్యం, రమేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

విజయం స్కూల్‌లో దీపావళి సంబరాలు



ఘనంగా 'విజయం' బిజినెస్ స్కూల్లో దీపావళి సంబరాలు

ప్రజాశక్తి చిత్తూరుఅర్బన్

విజయం బిజినెస్ స్కూల్లో దీపావళి సంబరాలు ఎంబీఏ ఎంసీఏ విద్యార్థులు శుక్రవారం ఘనంగా జరిపారు . ఈ సందర్బంలో విజయం విద్యాసంస్థల అధినేత డా. తేజోమూర్తి మాట్లాడుతూ చీకటి నిరాశ నిస్పృహలకు, అజ్ఞానానికి గుర్తుగా భావిస్తారని కాంతి (వెలుగు) ఆనందానికి, ఉత్సాహానికి ప్రతీక అని, అజ్ఞానమనే చీకటి నుంచి విజ్ఞానమనే వెలుగులోనికి పయనించి జీవితములో కొత్త అర్థాలు వెతుక్కోవాలని తెలిపే ఉద్దేశ్యమే దీపావళి అని విద్యార్థులకు తెలియచేస్తూ విద్యార్థులందరూ వెలుగు వైపు పయనించి మీ మీ జీవితాలలో వెలుగు నిండాలని ఆశించారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ శైలజామూర్తి మాట్లాడుతూ దీపం ఉన్న చోట ఐశ్వర్యం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. మురళి కష్ణ, డా. శేషగిరిరావు, కవిత, డా. జయంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఘనంగా ప్రపంచ సైన్సు దినోత్సవం

ప్రజాశక్తి- రేణిగుంట

రేణిగుంట జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలల లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులు, సైన్సు ఉపాధ్యాయులు ప్రపంచ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సభలో జనవిజ్ఞాన వేదిక తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు ఓ వెంకట రమణ మాట్లాడుతూ " సైన్స్ మానవులకు సౌకర్యవంతమైన, ఆరోగ్యవంతమైన జీవితాన్ని ఇచ్చిందన్నారు. ఆయుప్రమాణాన్ని పెంచిందన్నారు. ప్రజలందరికీ తప్పనిసరిగా కనీస శాస్త్రీయ అంశాలు తెలియజేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. సూడోసైన్స్, యాంటీసైన్స్‌కు వ్యతిరేకంగా అసలైన సైన్స్‌ను ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సైన్సు అధ్యాపకులు విజయకుమార్ ఉపాధ్యాయులు మోహన నాయుడు, జనవిజ్ఞాన వేదిక నాయకులు ఇమామ్ పాల్గొని ప్రసంగించారు.

కాలుష్య రహిత దీపావళి నిర్వహించాలి

ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ గౌతమి

ప్రజాశక్తి- రేణిగుంట

పట్టణంలోని ఆక్స్ఫర్డ్ స్కూల్ లో శుక్రవారం దీపావళి పండుగ పురస్కరించుకొని పర్యావరణం పట్ల బాధ్యతగా ఉండాలంటూ విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాలైన కళాకతులు, చిత్రపటాలు మట్టి దివ్వెలు, కాగితపు దివ్వెలతో అందంగా తీర్చిదిద్ది ఏర్పాటు చేసిన వస్తు ప్రదర్శన ఉత్సవం విజయవంతంగా జరిగింది. ఇటువంటి ప్రదర్శన వలన విద్యార్థులకు టపాకాయలు కాల్చడం వలన పర్యావరణం కాలుష్యం ఏర్పడుతుందని, గాలి నీరు నేల కలుషితం అవుతాయని, జంతువులకు మానవులకు హానికరం కలుగజేస్తుందని తెలిపారు. ఈ ప్రదర్శన ఉత్సవానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు వారికి నచ్చిన వస్తువులు కొనుగోలు చేసి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గౌతమి, రెస్పాండెంట్ మురళీకష్ణ మాట్లాడుతూ కాలుష్య రహిత దీపావళి పండుగను ఘనంగా జరుపుకోవాలని కోరారు.

ట్రాన్స్‌జెండర్లకు దీపావళి కానుక

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా భవాని నగర్ లోని విహెచ్ఎస్ వన్ స్టాప్ సెంటర్లో ఘనంగా దీపావళి వేడుకలు జరిగాయి, ఇందులో ట్రాన్స్ జండర్స్ పాల్గొన్నారు. వారి పట్ల ఆత్మవిశ్వాసాన్ని పెంచుతూ సమాజంలో ఏ రకమైన పనులకైనా, ఏ రకమైన అభివద్ధి కార్యక్రమాలైనా ముందుండాలని ప్రోత్సహిస్తూ దీపావళి వేడుకలు జరిపారు. ఇందులో ఉయ్ సపోర్ట్ వ్యవస్థాపకురాలు తహసునిసా బేగం మాట్లాడుతూ ఏ ఒక్క ట్రాన్స్ జెండర్ కైనా తమ సంస్థ ముందుండి సాయం చేస్తుందన్నారు. భవాని నగర్లోని విహెచ్ఎస్ వన్ స్టాప్ సెంటర్లోని కోఆర్డినేటర్ అపర్ణ, మురళి ఆధ్వర్యంలో 30 మంది ట్రాన్స్ జెండర్లకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నగరపాలక సంస్థ మున్సిపల్ కార్పొరేటర్ నరేంద్రనాథ్, నాగార్జున, నడ్డి నారాయణ, ముఖేష్ పాల్గొన్నారు , ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సంధ్య, శివ కుమార్, సదా యోగి ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



ఆర్కేలో ఘనంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి -చిత్తూరు అర్బన్ : స్థానిక రుక్మిణి కష్ణ స్వామి జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాలలో 17వ ఫ్రెషర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. మండపంలో నిర్వహించిన కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరస్పాండెంట్ డీకే బద్రీనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందించేందుకు తమ విద్యా సంస్థ ఆర్కే జూనియర్ కళాశాల కషి చేస్తుందన్నారు. క్రమశిక్షణతో విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేలా కష్టపడి చదవాలని కోరారు.

సీతమ్స్ ప్రిన్సిపాల్ వెంకటాచలపతి మాట్లాడుతూ శక్తిసామర్థ్యాలు ఉన్న విద్యార్థులు కాలానికి అనుగుణంగా కష్టపడి చదవాలని కోరారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు మాట్లాడుతూ ఆర్కే విద్యాసంస్థలు సేవా దక్పథంతో విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాయన్నారు 2023 ఇంటర్ పరీక్ష ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో తమ జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు డిఎల్ఎస్ఎ కార్యదర్శి కర్ణ కుమార్ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి.

పంట పొలాలపై ఏనుగుల దాడి

వరి, అరటి, కాయగూర పంటలు ధ్వంసం

ప్రజాశక్తి - పాకాల



పాకాల మండలం ఇ.పాలగుట్టపల్లి పంచాయతీ పరిధిలో గురువారం రాత్రి ఏనుగుల గుంపు పంట పొలాలను ధ్వంసం చేశాయి. అప్రమత్తమైన రైతులు అరుపులు, కేకలు, పెద్ద పెద్ద శబ్దాలతో అడవిలోకి దారి మళ్లించారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వ్యక్తి గత కార్యదర్శి బొందు సుబ్రమణ్యంరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని రైతులకు ధైర్యం చెప్పి అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం అటవీ సిబ్బంది అక్కడకు చేరుకుని బాధిత రైతుల ద్వారా ఏనుగుల కదలికలను తెలుసుకున్నారు. ఆ తర్వాత పంట నష్టం అంచనా వేశారు. అనంతరం రైతులతో పాటు నష్టం జరిగిన పంట వివరాలను నమోదు చేసుకుని వెళ్లారు. ఏనుగుల దాడిలో వెంకట రామాపురానికి చెందిన బాలరాజు నాయుడు, పాలగుట్ట పల్లికి చెందిన రఘునాథరెడ్డి, గురప్ప నాయుడులు సాగు చేసిన వరి, టమోటా, అరటి పంటలను పూర్తిగా ధ్వంసం చేయడం తో తీవ్రంగా నష్టపోయామని అటవీ అధికారులకు తెలిపారు.

నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

చిత్తూరు నగరపాలక స్టాండింగ్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. మేయర్ ఎస్ అముద, కమిషనర్ డా. జె అరుణ, డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు జీఆర్ శ్రీకాంత్, బి.పూర్ణచంద్రరావు, సహదేవన్ పాల్గొన్నారు. స్టాండింగ్ కమిటీ సమావేశంలో భాగంగా అజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు. చిత్తూరు నగరపాలక సంస్థకు సంబంధించి వివిధ షాపింగ్ కాంప్లెక్స్ నందు దుకాణాలకు సంబంధిత గుత్తదారులు బాడుగ చెల్లించక, ఎక్కువ మొత్తంలో బకాయి పడిఉన్న దుకాణాలను ఇప్పటికే సీజ్ చేశారు. సదరు బకాయిలను ఆర్ఆర్ యాక్ట్ ద్వారా వసూలు చేయుటకు, గుత్తలు రద్దు చేయుటకు, సీజ్ చేయబడిన దుకాణాలకు తిరిగి బహిరంగ వేలం ద్వారా కొత్త వారికి కేటాయించడానికి కమిటీ ఆమోదం ముద్ర వేసింది. నగరపాలక సంస్థకు చెందిన ఏఎస్ఎం, ఎమ్మెస్సార్, జై హింద్, గుర్రప్ప నాయుడు షాపింగ్ కాంప్లెక్స్ నందు ఖాళీగా ఉన్న దుకాణాలను బహిరంగ వేలం ద్వారా అద్దెకివ్వడానికి, ఏఎస్ఎం, ఎమ్మెస్సార్ షాపింగ్ కాంప్లెక్స్ లోని దుకాణాలను ఆప్కో వారికి అద్దె ప్రాతిపదికన కేటాయించడానికి స్టాండింగ్ కమిటీ ఆమోదముద్ర వేసింది. గంగినేని చెరువులో పర్యాటక శాఖ వారు బోటింగ్ నిర్వహణకు అనుమతించిన లీజుదారు నుండి నగరపాలక సంస్థకు చెల్లించవలసిన లీజు మొత్తాన్ని నిర్ణయించుటకు స్టాండింగ్ కమిటీ ఆమోదించింది. నగరపాలక సంస్థ పరిధిలో రెవెన్యూ, మెప్మా విభాగాలకు వాహనం కేటాయించడానికి కమిటీ ఆమోదముద్ర వేసింది. సహాయ కమిషనర్ గోవర్ధన్, ఆర్వో గోపాలకష్ణ వర్మ, సీఎంఎం గోపి, ఎంహెచ్వో డా. లోకేష్ పాల్గొన్నారు.

స్వచ్ఛ దీపావళి...శుభ దీపావళి : కమిషనర్

చిత్తూరు అర్బన్ : యువత, పిల్లలు దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, ఇదే సమయంలో పర్యావరణహితంగా "స్వచ్ఛ దీపావళి- శుభ దీపావళి"లో భాగస్వాములు కావాలని నగర కమిషనర్ డాక్టర్ జె అరుణ పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా తలపెట్టిన "స్వచ్ఛ్ దీవాళీ - శుబ్ దీవాళీ" స్ఫూర్తితో నగరంలోని ఆర్కే మోడల్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం నగర కమిషనర్ డా. జె అరుణ, జిల్లా అటవీశాఖ అధికారి సి.చైతన్య కుమార్ రెడ్డిలతో కలసి తమ అభిప్రాయాలను వెల్లడించారు. దీపావళి సందర్భంగా యువత, చిన్నారులు పర్యావరణహిత దీపావళిని నిర్వహించడానికి, గ్రీన్ దీపావళి జరుపుకోవాలన్నారు. దీపావళి పండుగ సందర్భంగా దీపాలు వెలిగించాలని, కాలుష్య కారకమైన, భారీ శబ్దాలను ఇచ్చే క్రాకర్స్ కు ప్రత్యామ్నాయంగా గ్రీన్ క్రాకర్స్ వినియోగించాలన్నారు. చిన్నారుల స్ఫూర్తిని నగర కమిషనర్ అభినందించారు.ఉపాధ్యాయులు తులసి పాల్గొన్నారు.

స్మశానవాటికలో అభివృద్ధి పనులకు భూమి పూజ

నగరంలోని కైలాసపురం స్మశాన వాటికలో పలు అభివద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ ఎస్ అముద, కమిషనర్ డా. జె అరుణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలోని కైలాసపురం కైలాసధామంలో నగర ప్రజల సౌకర్యార్థం ఆధునిక సౌకర్యాల కల్పనకు చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. స్మశాన వాటికలో గ్యాస్ ఆధారిత ఎలక్ట్రిక్ దహన వాటిక, ఇతరత్రా అభివద్ధి పనులను చేపట్టనున్నట్లు వివరించారు. అభివద్ధి పనుల్లో నగరపాలక సంస్థతో పాటు లైన్స్ క్లబ్ ఆఫ్ చిత్తూరు గోల్డ్, ఆర్యవైశ్య సంఘము, ఇతర సంఘాలు భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. స్మశాన వాటికలో అభివద్ధి పనులకు లైన్స్ క్లబ్ ఆఫ్ గోల్డ్, ఆర్యవైశ్య సంఘాలు తమవంతు విరాళాలను అందించాయి.

దీపావళి అందరికీ శుభం కలగాలి : కమిషనర్

దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, అందరికీ శుభం కలగాలని నగర కమిషనర్ డా. జె అరుణ ఆకాంక్షించారు. "స్వచ్ఛ దీపావళి శుభ దీపావళి" కార్యక్రమంలో భాగంగా నగరపాలక ఉద్యోగులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ మట్టి దీపపు ప్రమిదలను పంపిణీ చేశారు. పర్యావరణహిత దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు, కార్యాలయ ఉద్యోగులు, వార్డు కార్యదర్శులు, స్థానిక ప్రజలకు దీపపు ప్రమిదలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డా. లోకేష్, సీఎంఎం గోపి, మేనేజర్ తనూజ, సానిటరీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.





ముగిసిన ఈవిఎంల మాక్ పోల్

ప్రజాశక్తి - చిత్తూరు అర్బన్

జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో నమూనా పోలింగ్ ప్రక్రియను సజావుగా పకడ్బందీగా నిర్వహించామని కలెక్టర్ ఎస్. షన్మోహన్ తెలిపారు. జిల్లా సచివాలయంలోని ఎలక్షన్ గోడౌన్ నందు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ నెల 9,10 తేదీలలో నమూనా పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. అక్టోబర్ 16 నుండి జరుగుతున్న ఈవీఎంలు, వీవీ ప్యాట్ ల మొదటి విడత తనిఖీ ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు.కలెక్టర్ మాట్లాడుతూ రానున్న లోక్‌సభ, శాసనసభ ఎన్నికలు పురస్కరించుకుని జిల్లాకు 4,840 ఈవిఎంలు, కంట్రోల్ యూనిట్లు 4580, వివిప్యాట్‌లు 5325లు అందాయన్నారు. ఈ ప్రక్రియలో డిఆర్ఓ ఎన్. రాజశేఖర్, డిప్యూటీ కలెక్టర్ (ఎఫ్ ఎస్ ఓ) చంద్రశేఖర్ నాయుడు, భెల్ కంపెనీ ఇంజనీర్లు టీమ్ లీడర్ మాధవ రాజు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం : కమిషనర్

చిత్తూరుఅర్బన్ : స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులను ప్రోత్సహిద్దామని నగర కమిషనర్ డా. జె అరుణ పిలుపునిచ్చారు. దీపావళి పండుగ పురస్కరించుకొని కమిషనర్ చిత్తూరు ఎమ్మెస్సార్ షాపింగ్ కాంప్లెక్స్ వద్దనున్న జగనన్న మహిళా మార్ట్ లో షాపింగ్ చేశారు. పండుగకు కావలసిన వస్తువులను కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. మహిళలు "స్వచ్ఛ దీపావళి శుభ దీపావళి" పురస్కరించుకొని పర్యావరణహిత దీపావళి పండుగను జరుపుకోవాలన్నారు. మహిళలకు మట్టి ప్రమిదలను పంపిణీ చేశారు. స్వయం సహాయక సంఘాలు ఉత్పత్తులను కొని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఎంఎం గోపి, ఆర్పీలు స్వయం సహాయ సంఘాల మహిళలు పాల్గొన్నారు.

మునిరత్నం నాయుడుకి చెవిరెడ్డి పరామర్శ

చంద్రగిరి : మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన టీడీపీ నేత మునిరత్నం నాయుడుని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్విమ్స్ ఆసుపత్రిలో శుక్రవారం పరామర్శించారు. అతనిపై జరిగిన దాడికి విచారం వ్యక్తం చేస్తూ దాడికి పాల్పడిన వారెవ్వరినీ ఉపేక్షించబోనని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. పల్లెల్లో రాజకీయ గొడవలకు తావు లేకుండా ప్రశాంతతను కోరుకుంటానని, తప్పు ఎవ్వరు చేసినా శిక్షకు సిద్ధ పడాల్సిందే అన్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేయగా ప్రమాదం లేదని వైద్యులు వివరించారు.

13న స్విమ్స్ ఓపీకి సెలవు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

దీపావళి పర్వదినం సందర్భంగా స్విమ్స్ ఓ.పి, ఓ.టి.లకు 13న సోమవారం సెలవు ప్రకటించారు. అత్యవసర సేవలు యధాతథంగా కొనసాగుతాయని స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్‌వి కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

సర్పంచ్ చొరవతో వాటర్ ట్యాంక్ శుభ్రం


ట్యాంక్ క్లీనింగ్ పర్యవేక్షిస్తున్న పంచాయతీ కార్యదర్శి

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండలంలోని లక్కనపల్లి పంచాయతీలోని శెట్టిపల్లిలో సర్పంచ్ కృష్ణారెడ్డి చొరవతో వాటర్ ట్యాంక్‌ను క్లీన్ చేయించారు. వాటర్ ట్యాంకులో నీళ్లు అపరిశుభ్రంగా వస్తున్నాయని స్థానికుల విన్నపం మేరకు శుక్రవారం ట్యాంకు శుభ్రం చేయించారు. పంచాయతీ కార్యదర్శి సుబ్రమణ్యం, ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షించారు.

కంటి అద్దాలు పంపిణీ

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: కంటి చూపులోపం ఉన్న విద్యార్థులకు అధికారులు శుక్రవారం కంటి అద్దాలను ఉచితంగా పంపిణీ చేశారు. మండలంలోని నెల్లేపల్లి ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన కంటి పరీక్షల్లో గంగాధరనెల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన 15మంది విద్యార్థులు, నెల్లేపల్లి పాఠశాలకు చెందిన 33మంది విద్యార్థులకు కంటి చూపు సమస్య ఉన్నట్లు డాక్టర్లు నిర్ధారించారు. దీంతో శుక్రవారం పిహెచ్‌సి డాక్టర్ దుర్గాదేవి, హెచ్‌ఎం హేమలతలు విద్యార్థులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిహెచ్‌వో శ్రీనివాసులు, ఆప్తమాలిక్ ఆఫీసర్ రమీలా పాల్గొన్నారు.

దీపావళి కానుక అందజేత

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: దీపావళి సందర్భంగా మండలంలోని లక్కనపల్లి సచివాలయ సిబ్బందికి వైసిపి నాయకుడు దీపావళి కానుక అందజేశారు. సుమారు రూ.2వేలు విలువైన గిఫ్ట్‌బాక్సులను శుక్రవారం సిబ్బందికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, పంచాయతీ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి


నిరసన తెలుపుతున్న జనసేన నేతలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: లబ్ధిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని జనసేన నేత పొన్నా యుగంధర్ డిమాండ్ చేశారు. శుక్రవారం టిఆర్‌పురం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. టికెపురం, టిఆర్‌పురం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇంటిపట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఆయన వెంట లబ్ధిదారులు, నాయకులు ఉన్నారు.


వైసిపి జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని తిరుమలయ్యపల్లి పంచాయతీ మొరవ గ్రామంలో శుక్రవారం నాయకులు వైసిపి జెండా ఆవిష్కరణ చేశారు. స్థానిక సర్పంచ్ భారతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పిటిసి సుకుమార్, నాయకులు పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆయుధ పూజ

ప్రజాశక్తి-రామకుప్పం: స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం బ్యాంకులో అధ్యక్షులు వేణుగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ఆయుధపూజ కార్యక్రమం జరిగింది. పనిముట్లు ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఏడాది వర్షాలు సంవృద్ధిగా కురవాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్ నారాయణస్వామి, బద్యానాయక్, ఎంపిటిసి మంజునాథ్, నారాయణరెడ్డి, లక్ష్మీపతి, ఆనందనాయుడు తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ప్రజాశక్తి-నగరి: రోడ్డు ప్రమాద బాధితురాలికి మంత్రి ఆర్‌కె రోజా రూ.3లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. శుక్రవారం నగరి క్యాంపు కార్యాలయంలో ఆర్థిక సాయం చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. మండలంలోని తెరణి గ్రామానికి చెందిన మోహన్‌కుమార్ మూడు నెలల క్రిత రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైయ్యాడు. సిఎంసిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చులకు గాను మంత్రి ఆర్‌కె రోజా బాధితుడికి సీఎం సహాయ నిధి నుంచి రూ.3.20లక్షలు సాయాన్ని అందజేశారు.

రాళ్లబుదుగూరు ఎస్‌ఐగా సుమన్ బాధ్యతలు



ప్రజాశక్తి-శాంతిపురం: రాళ్లబుదుగూరు నూతన ఎస్‌ఐగా సుమన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఈయన యాదమరి స్టేషన్‌లో పనిచేస్తూ రాళ్లబుదుగూరు బదిలీ అయ్యారు. శాంతి, భద్రతల దృష్ట్యా కఠినంగా వ్యవహరిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి-నగరి: మండలంలోని బుగ్గ అగ్రహారంలో టీటీడీ అనుబంధంలో ఉన్న అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర ఆలయంలో శుక్రవారం దాతలు భక్తులకు అన్నదానం చేశారు. దర్శనానికి విచ్చేసిన భక్తులకు వైజాగ్‌కు చెందిన దాత పవన్ అన్నదానం చేశారు.

ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశాన్ని నిర్వహించండి


ప్రజాశక్తి-పెద్దపంజాణి: ఎస్సి, ఎస్టి మానిటరింగ్ సమావేశం నిర్వహించాలని వీరపల్లి ఎంపిటిసి సుబ్రమణ్యం కోరారు. నాలుగేళ్లుగా సమావేశం నిర్వహించలేదని ఎంపిపికి తెలిపారు. మండలంలో వెలుగు సంఘాల అవకతవకలపై అధికారులు పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు.

గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని నాగిరెడ్డిపల్లి పంచాయతీ సర్పంచ్ కుమారమ్మ కుమార్ రెడ్డి, నిర్మించుకున్న గృహ ప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటే గౌడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు ఆశీస్సులు అందజేశారు. ఆయన వెంట ఎంపీపీ రెడ్డెప్ప, మండల కన్వీనర్ బాగారెడ్డి,జెడ్పిటిసి సుష్మా కీర్తి, వై సిపి జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, సర్పంచులు చంద్ర మోహన్, ఎంపీటీసీ పావణి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెలను కప్పేసిన మంచు దుప్పటి




పచ్చని పంట పొలాలు.. చుట్టూ కొండలు.. పొద్దుపొద్దున్నే కోడికూతలు.. పల్లెలను కమ్మేసిన పొగమంచులో అప్పుడే ఆకాశాన్ని చీల్చుకుంటూ ఉదయిస్తున్న సూర్య కిరణాలు శుక్రవారం ఉదయం చూపరులను ఆకట్టుకుంది. గంగాధరనెల్లూరు మండలం తూగుండ్రం వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం ప్రకృతి ప్రేమికులను కనువిందు చేసింది.
- ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు

భలే..భలే.. రుచులు బాలయ్య!



జైబాలయ్య హోటల్


దుర్గాప్రసాద్, లావణ్య దంపతులు

- క్వాలిటీ నెంబర్ వన్‌గా జైబాలయ్య హోటల్


ప్రజాశక్తి-వెదురుకుప్పం: ఆడుతూ పాడుతూ.. బాల్యంలో చదువు సాగించాల్సిన వయసులోనే కష్టాలు ఎదుర్కొని, చదువును ఆపకుండా ముందుకు సాగాడు ఓ యువకుడు. నాన్న ఆదరణ, బంధువుల ఆప్యాయతలకు దూరంగా ఉంటూ అవమానాలు ఎదురొడ్డి నిలిచిన యువకుడు పలువురి మన్ననలను పొందుతున్నాడు. తిరుపతి జిల్లా పుత్తూరు మున్సిపాలిటి పరిధిలో లావణ్య, దుర్గాప్రసాద్ దంపతులు జై బాలయ్య హోటల్ నిర్వహిస్తున్నారు. నలుగురికి జీవనోపాధి కల్పిస్తున్నాడు. నాయుడుపేట దగ్గర గుడిమల్లం నుంచి వచ్చిన దుర్గాప్రసాద్ జీవితంలో అనేక కష్టాలను ఎదుర్కొని హోటల్ నిర్వహిస్తున్నానని తెలిపాడు. బిఎస్సి కంప్యూటర్స్ పూర్తి చేసిన దుర్గాప్రసాద్ హోటల్ నిర్వహణలో రుచి, నాణ్యతను పాటిస్తున్నాడు. ఆ హోటల్‌లో భోజనం చేసిన వాళ్లు భలే.. భలే.. రుచులు అంటూ కితాబిస్తున్నారు. తక్కువ ధరలు, నాణ్య మైన భోజనం పెడుతున్నారని స్థానికులంటున్నారు.

ఘనంగా మైనార్టీల సంక్షేమ దినోత్సవం



ప్రజాశక్తి-నగరి: స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాలలో మైనారిటీల సంక్షేమ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ భాస్కర్‌రాజు అధ్యక్షత వహించి ప్రసంగించారు. స్వతంత్ర భారత దేశంలో విద్యారంగానికి గట్టి పునాదులు వేయడానికి కృషిచేసిన వారిలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ అగ్రగణ్యుడన్నారు. తొలి విద్యాశాఖ మంత్రి అయిన ఆయన జన్మదినాన్ని జాతీయ విద్యాదినోత్సవంగాను, మైనారిటీల సంక్షేమ దినోత్సవంగాను నిర్వహించడం జరుగుతోందన్నారు. ఐక్యూ కోఆర్డినేటర్ డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, పీజీ కోఆర్డినేటర్ వేణుగోపాల్, అధ్యాపకులు అరుణ కుమారి, సుహాసిని, రామాంజనేయులు, ఉమామ హేశ్వరి, కిరణ్‌కుమార్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం


గంగాధరనెల్లూరు: ప్రజలకు మ్యానిఫెస్టోను వివరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి జరుగుతుందని జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమనాయుడు అన్నారు. శుక్రవారం మండలంలోని వరత్తూరు పంచాయతీలో ఇంటింటి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి మినిమ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో డాక్టర్ థామస్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు జ్యోతి యాదవ్, నరసింహులు, సోము, రూపేష్ తదితరులు ఉన్నారు.

చంద్రబాబుతోనే మహిళ సంక్షేమం

ప్రజాశక్తి-రామకుప్పం: రాష్ట్రంలో మహిళా సంక్షేమం, అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని టిడిపి మండల కన్వీనర్ ఆనందరెడ్డి అన్నారు. మండల టిడిపి కార్యాలయంలో శుక్రవారం తెలుగు మహిళ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ముఖ్య అతిథులుగా కుప్పం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును సిఎంగా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో పద్మమ్మ, మంగమ్మ, సుగుణమ్మ, స్వాతి, రాణమ్మ, తిరుపతమ్మ, అరుణ, నవహీరా, వీణా, నవనీత తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం: వైసిపి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోని ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపం చాయతీ వైసిపి ఇంచార్జి గుండ్రాజు శివశంకర్ రాజు అన్నారు. తిరుమల నగర్ గ్రామపంచాయతీ సచివాలయం ఆవరణలో జగనన్న సురక్షను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐదు వైద్య విభాగాలకు చెందిన వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఎంపిహెచ్ఓ లు, ఆశ వర్కర్ల తో పాటు సచివాలయ సిబ్బంది కార్యక్రమానికి సహకారాన్ని అందించారు. వివిధ ఆరోగ్య సమస్యలపై జగనన్న సురక్ష కార్యక్రమంలో 587 మంది స్థానిక ప్రజలు పాల్గొని తమ ఆరోగ్య సమస్యలపై వైద్యుల నుండి తగిన సూచనలు ఉచిత మందులను తీసుకున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు స్రవంతి, సుకన్య, మురళి, సందీప్, శ్రీతేజ, దామోదర్, సచివాలయ సెక్రటరీ జయ శంకర్, ఎంపిహెచ్ఓ లు నరేష్, అమరావతి పాల్గొన్నారు.

ప్రతి అర్జీకి పరిష్కారం చూపాలి


అర్జీలు స్వీకరిస్తున్న జెసి శ్రీనివాసులు

ప్రజాశక్తి-నగరి: ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీకి సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని జెసి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నింద్ర మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. ప్రతి బుధ, శుక్రవారాల్లో మండల స్థాయిలో నిర్వహించి ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను తప్పని సరిగా పరిష్కరించాలని కాని పక్షంలో ఎందుకు పరిష్కారం కాలేదో స్పష్టంగా వారికి తెలియజెప్పాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ డ్వామా పిడిలు పద్మనాభం, గంగాభవాని, ఆడివో సుజన, డిటిసి నిరంజన్‌రెడ్డి, డిపివో లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తగిన జాగ్రత్తలు పాటిస్తూ పండుగ జరుపుకోవాలి



ప్రజాశక్తి-నగరి: ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ దీపావళి పండుగ జరుపుకోవాలని నగరి అగ్నిమాపక అధికారి సుబ్బరాజు సూచించారు. శుక్రవారం ఆయన నగరిలో మాట్లాడుతూ పిల్లలు బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే టపాకాయలు కాల్చాలని తెలిపారు. టపాకాయలు కాల్చేప్పుడు తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం అని పేర్కొన్నారు. అత్యవసర అగ్ని ప్రమాద సమయాల్లో 9963737024, 08677236122 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి



ప్రజాశక్తి-పెద్దపెంజాణి: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి అధికారులు చొరవ చూపాలని ఎంపిపి రెడ్డెప్ప అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మట్లాడుతూ లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు. అధికారుల సమన్వయంతో మండలాన్ని మరింత అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. జెడ్పిటిసి సుష్మారెడ్డి, వైస్ ఎంపిపి జిడి బాబు, అధికారులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఘనంగా ఆయుధ పూజ


సచివాలయంలో నిర్వహిస్తున్న దసరా వేడుకలు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని అన్నెమ్మ గారిపల్లె సచివాలయం, ఆర్‌బికెలలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ వనజమ్మ, వైసిపి నాయకులు రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి లలితకుమారి, ఆర్‌బికె సిబ్బంది దసరా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఏపీకి జగన్ ఎందుకు కావాలి?: మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గూడూరు రూరల్ : ఏపీకీ జగనే ఎందుకు కావాలి? అని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ విమర్శించారు. శుక్రవారం గూడూరు పట్టణంలో నీ టీడీపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం కొత్తగా వై ఏపి నీడ జగన్ అనే కార్యక్రమం చేపట్టిందని పేర్కొన్నారు. ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాదుడుతో 52 నెలల పాలనలో ఒక్కో కుటుంబం పై మోపిన అదనపు భారం 8 లక్షల 25 వేల 549 రుపాయలని ఇందుకా ఏపి నీడ్స్ జగన్ అనాల్సింది? అని ఎద్దేవా చేశారు.

బినామీలకు రూ.2.2 లక్షల కోట్ల విద్యుత్ కాంట్రాక్టులు

స్మార్ట్ మీటర్లు,విద్యుత్ ఛార్జీల భారం రూ.57 వేల కోట్లు మోపారని, అయినా కరెంటు కోతలు,విద్యుత్ పరికరాల కొనుగోళ్లలో రూ.15 వేల కోట్ల కమిషన్ తాడేపల్లి ప్యాలెస్ కు వెళ్ళింది ఇందుకా జగన్ ఏపి కీ అవసరం అని విమర్శించారు. యువత కు 2.30 లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పి మోసం చేసినందుకా ,ఉచిత ఇసుక విధానం రద్దు చేసి, నాలుగు రెట్లు ఇసుక రేట్లు పెంచి, భవన నిర్మాణ రంగాన్ని కుప్పకూల్చి 70 లక్షల భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయారు.ఇందుకా ఏపి నీడ్స్ జగన్ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,కొండూరు వెంకటేశ్వర్లు రాజు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య, దువ్వూరు రవీంద్ర రెడ్డి,పార్లమెంట్ క్రిష్టియన్ సెల్ అధ్యక్షులు తాతపూడి ఇశ్రాయేలుకుమార్, నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం పాల్గొన్నారు.

చలో విజయవాడకు తరలి రండి: సిపిఎం

ప్రజాశక్తి-పాకాల: 'అసమానతలు లేని అభివృద్ధి కోసం చలో విజయవాడకు తరలి రండి..'అని సిపిఎం నాయకులు మధుసూదన్ రావు కోరారు. శుక్రవారం ఆయన ప్రజా రక్షణ భేరి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం రాష్ట్ర కేంద్రం మేరకు ఈ నెల 15వ తేదీ జరగనున్న ప్రజారక్షణ భేరి సభకు విజయవాడకు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - బాలాయపల్లి : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య శాఖ డిప్యూటీ మాస్ మీడియా అధికారి కిరణ్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలాయపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ప్రమీల ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులు, డెంగీ, దోమల నివారణ చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. దోమలు లేకుండా ప్రతి శుక్రవారం డ్రైడే ను తప్పనిసరిగా పాటించాలని పరిసరాల లో కొబ్బరి చిప్పలు, టైర్లు,తొట్టెలు పూల కుండీ లు, వాడని రోళ్లు, మొదలైన వాటిలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. దోమలు కుట్ట కుండా జాగ్రత్త తీసుకుంటూ పొడవాటి దుస్తులు ధరించడం, వేపాకు పొగ వేసుకోవడం , దోమ తెర వాడుకోవడం మొదలైనవి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారిని ప్రమీల, ప్రధానో పాధ్యాయులు రవీంద్ర, ఆరోగ్య కార్యకర్త శ్రావణి, ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్త గీత పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి


నగరి: సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఆర్‌కె రోజా

ప్రజాశక్తి-సదుం: గెలుపే లక్ష్యంగా వైసిపి కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి అన్నారు. శుక్రవారం సదుం సచివాలయ పరిధి లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇంటిం టికీ వెళ్లి వచ్చే ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సోమశేఖర్‌రెడ్డి, ఎంపిపి ఎల్లప్ప, సదుం సర్పంచ్ ఉషారాణి, నా యకులు మధన్‌మోహన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురం: సంక్షేమ పథకాలు నచ్చితేనే ఓటు వేయండి అని అడిగిన ఏకైక సీఎం జగన్మోహన్‌రెడ్డి అని ఏపీఎస్ఆర్టీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ విజయానందరెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లి సచివాలయం వద్ద వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ డివి డిల్లెయ్య, జెడ్పిటిసి రమణప్రసాద్‌రెడ్డి, ఎంపిడివో కృష్ణయ్య, తహశీల్దార్ బెన్నురాజు తదితరులు పాల్గొన్నారు.

పాలసముద్రం: సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్రానికి సుపరిపాలన అందిస్తున్నారని వైసిపి కన్వీనర్ తులసి యాదవ్ అన్నారు. మండలంలోని వెంగళరాజు కుప్పం పంచాయతీలో శుక్రవారం వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పిటిసి అన్బుగలన్, సర్పంచ్ లిల్లి ఆనంద్, వైస్ ఎంపీపీ పుష్ప ప్రకాష్, ఎంపిటిసి గోవిందరాజులు, నాయకులు సుమన్‌రాజు, కేశవరెడ్డి, షణ్ముగంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరం: సీఎం వైఎస్ జగన్ పాలనతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎంపిపి లత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు బాలాజి, శేఖర్‌రాజు, ధనంజయవర్మ, పురంధర్, లోకనాథరెడ్డి, గోపి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో మరెక్కడా ఇన్ని పథకాలు అమలు కాలేదు

- మంత్రి ఆర్‌కె రోజా

ప్రజాశక్తి-నగరి: దేశంలో ఏ రాష్ట్రంలో ప్రవేశ పెట్టని సంక్షేమ పథకాలు సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. శుక్రవారం నగరి ఏకాంబరకుప్పం సచివాలయ వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించి మట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పదవీబాధ్యతలు చేపట్టిన తరువాత రాష్ట్రానికి జరిగిన మేలు వివరించారు. పూర్తి పారదర్శికంగా అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్కె సెల్వమణి, నాయకులు బాలకృష్ణ, బాలన్, శ్రీనివాసన్, బిడి భాస్కర్, భూపాలన్, దయానిధి, పురుషోత్తం, జైలాబ్దీన్, ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


సదుంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు పెద్దిరెడ్డి



ఎస్ఆర్‌పురం: కార్యక్రమంలో విజయానందరెడ్డి

టిటిడి ఉద్యోగి హఠాన్మరణం



ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: సస్పెన్షన్‌లో ఉన్న టిటిడి ఉద్యోగి గంగాధరనెల్లూరు బస్టాప్ కూడలిలో హఠాన్మరణం చెందారు. ఎస్ఐ రామాంజనేయులు కథనం మే రకు.. పాకాల మండలం మిట్ట గాదంకికి చెందిన నాగ భూషణం(38) శుక్రవారం ఉదయం స్థానిక బస్‌స్టాండ్ కూడలి వద్ద నడుచుకొంటూ వెళుతూ అకస్మాత్తుగా కిందపడ్డాడు. అతన్ని గుర్తించిన స్థానికులు పరిశీలించగా హఠాన్మరణం చెందినట్లు భావించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నాగభూషణం టీటీడీ విజిలెన్స్‌లో 15ఏళ్లుగా పని చేసి ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్నట్లు గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

శాంతికి భంగం కలిగిస్తే చర్యలు

ప్రజాశక్తి-సోమల: శాంతికి భంగం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ఎస్ఐ వెంకట నరసింహులు అన్నారు. శుక్రవారం పేటూరు గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

టైక్వాండో పోటీల్లో విద్యార్థికి సిల్వర్ మెడల్



ప్రజాశక్తి - సోమల: తిరుపతి జిల్లా తిరుపతి రూరల్ మండలం పెరుమాళ్ల పల్లె జెడ్పి ఉన్నత పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న నాగేంద్ర అండర్14 విభా గంలో రాష్ట్ర స్థా యి టైక్వాండో పోటీలలో సిల్వర్ మెడల్ సాధిం చినట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యా యురాలు నాగమల్లేశ్వరి తెలిపారు. రైల్వే కోడూరులో శుక్రవారం జరిగిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలోనే సిల్వర్ మెడల్ సాధించడం హర్షిం చదగ్గ విషయమని పాఠశాల హెచ్ఎం నాగరాణి తెలిపారు. నాగేంద్రకు పలువురు అభినందనలు తెలిపారు.

పెద్దిరెడ్డిని కలిసిన మంత్రి నాగార్జున

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా పర్యటనలతో శుక్రవారం తిరుపతికి విచ్చేసిన మంత్రి మెరుగు నాగార్జున న్యూ మా రుతి నగర్ లోని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగృ హానికి చేరుకొని, ఆయనకు పుష్పగుచ్చాన్ని అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ బిషప్స్ కౌన్సిల్ చైర్మన్ ఎలమంచిలి ప్రవీణ్, బొల్లి ముంత ఏడుకొండలు, మార్కెట్ చైర్మన్ షేర్ శ్రీనివా సరావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పాల్గొన్నారు.

మీతో ఉంటా.. మీ కోసమే పనిచేస్తా: నేదురుమల్లి

ప్రజాశక్తి - బాలాయపల్లి : 'మీతో ఉంటూ మీ సంక్షేమం కోసమే పని చేస్తాం..' అని తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు, వెంకటగిరి కన్వీనర్ నేదురుమలి రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు వెందోటి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు? అనే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఆ పథకాలు ప్రతి కుటుంబానికి అందాయా లేదా? అని పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. అంతేకాకుండా సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబాన్ని పలకరించామని గుర్తు చేశారు.

డబ్బుతో పలకరిస్తున్నాం: ఎంపిపి

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి డబ్బు ఇచ్చి 'మీరు ఎలా ఉన్నారు? బాగున్నారా? మీకు ఈ డబ్బులు వచ్చాయా?' అని పలకరిస్తున్న మొట్టమొదట వ్యక్తి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని అని బాలాయపల్లి ఎంపీపీ గూడూరు భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా బర్శి భోగ బండారు ఉత్సవం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శ్రీ హథీరాం బావాజీ బర్శి భోగ బండారు ఉత్సవాన్ని బంజార(లంబాడీ) సామాజిక వర్గానికి చెందిన వందలాది మంది తిరుపతి నగరంలో ఊరేగింపుగా ఈ ఉత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ కన్వీనర్ శివ నాయక్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయ పద్ధతిలో నిర్వహిస్తున్నామన్నారు. సేవా ఫఢ్ నుంచి అఖండ జ్యోతిని ఊరేగింపుగా తీసుకెళ్ళి శనివారం తిరుమల వేణుగోపాల స్వామి ఆలయం ప్రాంగణంలోని శ్రీ హథీరాం బావాజీ సమాధి వద్ద పట్టు వస్త్రాలు సమర్పించడంతో ముగుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐపిఎస్ అధికారి డీ టి నాయక్, మాజీ మంత్రులు జగన్నాథ నాయక్, బాబారాం చౌహాన్, మాజీ పార్లమెంటు సభ్యుడు సీతారాం, పెద్ద సంఖ్యలో బంజారా ప్రజలు పాల్గొని సాంప్రదాయ నృత్య గీతాలను ఆలంబిస్తూ ఊరేగింపు నిర్వహించారు.

ఎమ్మెల్యేకి సన్మానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణం లోని అల్లూరి ఆదిశేషా రెడ్డి స్టేడియంలో వాకింగ్ చేసున్న ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్ రావు నీ గ్రౌండ్ లో వాకింగ్ చేసే వాకర్స్, క్రీడాకారులు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేడియం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామన్నారు.

దొంగ ఓట్లు తొలగించండి..

కొత్తవి నమోదు చేయండి

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: దొంగ ఓట్లను తొలగించి, కొత్త ఓట్లను నమోదు చేయాలని బిఎల్ఓలకు తహశీల్దార్ పరమేశ్వరస్వామి ఆదేశించారు. పట్టణంలోని స్థానిక పురపాలక సంఘం వైయస్సార్ భవనంలో బిఎల్ఓలు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బందితో ఓటర్ల జాబితాపై మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎంఎన్ రెడ్డితో కలసి తహశీల్దార్ పరమేశ్వర స్వామి శుక్రవారం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సందర్భంగా తాసిల్దారు మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ. ఓటర్లు చనిపోయిన వారు కోట్లు ఉంటే వాటిని పరిశీలించి. తొలగించాలని. దొంగ ఓట్లు ఉన్నట్లయితే పరిశీలించి తొలగించాలన్నారు.